

Sri Raja Rajeswari's
SUMATI
రాజరాజేశ్వర వారి
సుమతి

# అంజలీ పిక్చర్స్

## మూడవ చిత్రం

# ?

## తెలుగు, తమిళ, హిందీ భాషలలో

## మీ అభిమాన తారాగణంతో

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ

దర్శకుడు :

కడారు నాగభూషణం.

★

సంయుక్త దర్శకుడు :

జి. ఆర్. రావు.

★

సహాయదర్శకులు :

సి. టి. రాజన్,
ఇంటూరి వెంకటేశ్వర రావు,

★

ఛాయాగ్రహణము :

కమల్ ఘోష్.

★

శబ్దగ్రహణము :

పి. రంగారావు.

★

శిల్పము :

ఘటే గాంకర్.

వేషధారణ :

హరిపాదచందర్, మంగయ్య.

★

ప్రొడక్షన్ మేనేజరు :

డి. ఎల్. నారాయణ.

★

పబ్లిసిటీ ఆర్టు డైరెక్టరు :

కె. నాగేశ్వర రావు.

★

గానము :

హెచ్ ఆర్ పద్మనాభ శాస్త్రి
ఎస్. బి. దినకర రావు.

★

మాటలు :

మొక్కపాటి నరసింహశాస్త్రి

★

పాటలు :

దైతా గోపాలం.

స్టూడియో : జెమినీ స్టూడియోస్ మద్రాసు.

# పాత్రధారులు

| | |
|---|---|
| సి. యస్. ఆర్. ఆంజనేయులు | కౌశికుడు |
| టి. రామకృష్ణశాస్త్రి | దేవదత్తుడు |
| ఆరణి సత్యనారాయణ | శంకరభట్టు |
| టి. ఆర్. శేషన్ | నారాయణశర్మ |
| మొక్కపాటి నరసింహశాస్త్రి | మహేంద్రదీక్షితులు |
| కె. వి. సుబ్బారావు | అవధానులు |
| జె. శేషగిరిరావు | జయరాముడు |
| ఎం. వి. సూర్యనారాయణ | బ్రహ్మన్న సోమయాజులు |
| డాక్టరు సి. హెచ్. వెంకటచలం | శివుడు |

★

| | |
|---|---|
| కన్నాంబ | సుమతి |
| బళ్ళారి లలిత | మోహిని |
| కొమ్మూరి పద్మావతీదేవి | గౌరమ్మ |
| కాకినాడ రాజరత్నం | పార్వతి |
| కె. లలిత | ధర్మదేవత |
| కె. గంగారత్నం | నాయకురాలు |
| రేణుక | కమల |
| అంజనీబాయి | నాట్యకర్త్రి |

ఇందలి పాటలుగాని, పద్యములుగాని మా అనుమతి లేనిదే సినీమాలలోను నాటక ప్రదర్శనములలోను పాడరాదు. రికార్డులలోను యిాయరాదు.

# కథా సంగ్రహము

ప్రతిష్ఠానపురంలో కౌశికుడను బ్రాహ్మణుడు సదాచార సంపన్నుడు, సంగీతఅభినయశాస్త్రాలలోనిధి, సుమతి ఆయన భార్య.

కౌశికుని మహారాజు దర్బారులో బ్రాహ్మణ్యసమక్షాన సత్కరిస్తాడు. బ్రాహ్మణపెద్దలంతా ఈసత్కారానికి సంతోషిస్తారు. కుట్రకారులలో కొందరికిఅసూయ పుడుతుంది. సత్కరింపబడ్డ కౌశికుని మీద నాట్యకత్తె మోహినిమనస్సు లగ్నమవుతుంది. దేవదత్తుడు మోహినికి విటుడు. అభినయశాస్త్రంలో విశేషాలు తెలిసికోవాలని సాకుచెప్పి మోహిని కౌశికుని తనయింటికి తీసుకురమ్మని దేవదత్తుని ప్రేరేపిస్తుంది. అతడు శంకరభట్టుతో పురాణకాలక్షేపం చేస్తున్న కౌశికునివద్దకు వచ్చి మాటలసందర్భంలో మోహిని అభినయచాతుర్యాన్ని పొగడి జరుగనున్న దేవాలయ నృత్యానికి కౌశికుని ఆహ్వానిస్తాడు. ఆనృత్యంచూచి కౌశికుడు తనఆనందాన్ని తెలపడంకోసం మోహినికి తన ఉంగరాన్ని బహూకరించి వేలికి స్వయముగా తొడుగుతాడు. అది చూచిన దేవదత్తుని హృదయంలో కోపాగ్ని జనిస్తుంది.

మోహపరవశురాలైన మోహిని దేవాలయంలో కౌశికుని కలిసికొని తనయింటికొకసారి రమ్మని ప్రాధేయపడుతుంది.

కౌశికుడు మోహిని ఇంటికివెళ్లి మోహిని బాహువల్లరిలో బందీఅయ్యాడు. అప్పటినుంచీసుమతి తననెంతోగాఢంగా ప్రేమించిన మగడిప్పుడు తనకు దూరమయ్యాడని పరితపించింది.

కౌశికునిమరిగిన మోహిని దేవదత్తున కుద్వాసనచెప్పింది. తనను బయటికి పంపిన కౌశికునిమీద దేవదత్తుడు పగపట్టాడు. సుమతి కౌశికుని ఫలహారాలు తీసుకుపోతుంది. వేశ్యాలోలు

డైన కౌశికుడు ఆమెను తూలనాడి జుట్టుపట్టుకొని బయటికి ఈడ్చేస్తాడు. పగబట్టిన దేవదత్తుడు, మొదటినుంచి కౌశికుని మీద గుఱ్ఱున్న నారాయణశర్మ యిద్దరూ కలిసి బ్రాహ్మణ సంఘంచేత కౌశికుడు వెలిఅయ్యేటట్టు చేస్తారు. మహారాజు కౌశికుని అగ్రహారాలను లాక్కొని దేవాలయాని కిమ్మని మోహినిని రాజప్రసాదంలో అడుగుపెట్టడానికి వీల్లేదనిఉత్తరు విస్తాడు. డబ్బులేని కౌశికుని వదిలించుకోవడానికి మోహిని దేవ దత్తుని సహాయాన్ని తిరిగి పొందుతుంది. పతితుడైన కౌశికుడు వెళ్లగొట్టబడి మోహిని వీధిగుమ్మం దగ్గర స్మృతిలేకుండా పడి వుంటాడు. సుమతికి యింట్లో దుశ్శకునాలు కన్పడతాయి. ఆ రాత్రి మోహిని యింటివద్దకు వెళ్ళి దుమ్ములో ఏకాకిగా పడున్న నాథుని చూచి స్మారకం వచ్చాక యింటికి తిరిగి తీసుకొస్తుంది.

వెలివేసిన బ్రాహ్మణ్యం కౌశికుని యింటిమీదికి దాడి సాగిస్తారు. సుమతీ, శంకరభట్టుల హితవుమీద కౌశికుడు ఆ యిల్లువదలిపెట్టి మరొక గ్రామానికి జేరుకుంటాడు. తన జీవి తంలో సంభవించిన విప్లవాన్ని తలచుకొని కౌశికుడు ఒకనాటి రాత్రి మతిభ్రమణంబొంది సుమతికి చెప్పకుండా ఆయింటినుంచి పారిపోతాడు ఆమె జీవితంలో యిదిమరో విషాదఘట్టం. భర్త కోసం వెతికివెతకి చివరకు సుమతి ప్రాణత్యాగం చేసుకోవా లని ఒకత్రాచుపామును పట్టుకోబోతుంది. ఆపాము ధర్మదేవత. ఆత్మహత్య మహాపాతకమని ధర్మదేవత సుమతికి బోధిస్తుంది.

భర్తను వెతకడానికి అడవుల్లో తిరుగుచున్న సుమతిని చెంచువాళ్ళు చెరబట్టబోతారు. ఆమెక్రోధాగ్ని కిరణాలు వాళ్ళ జీవతంతువులను దహించేస్తాయి. వాళ్ళామెకు కాళికాలయాన్ని

(1)

దేవదత్తుడు తరుణీరో నన్ కరుణగనుమా
మరుని బారికి గురిచేయకుమా
పరునిగా నను భావింపకుమా
మారుని ఆజ్ఞల్ మీరగవశమా
ధారుణి ఎంతటివారికైనా (2) ||తరు||

శాస్త్రి శ్లో. శబ్దబ్రహ్మమయీ, చరాచరమయీ, జ్యోతిర్మయీ, వాఙ్మయీ,
నిత్యానందమయీ, నిరంజనమయీ, తత్వంమయీ, చిన్మయీ,
తత్వాతీతమయీ, పరాత్పరమయీ, మాయామయీ, శ్రీమయీ,
సర్వైశ్వర్యమయీ, సదాశివమయీ, మాంపాహి మీనాంబికే.

కౌశికుడు ప|| అప్పుడు డాయ వచ్చె నరుణాబ్జకళాధరు గౌరి భక్తితో (3) C.S.R.
నప్పుడు డాపె నీశ్వరుడు సంచితయోగ సమాధి నిష్ఠమై
దప్పక బాహ్యసీమ ప్రమదం బెసగం బరమంబు సోహమై
యొప్పెడు దివ్యతేజము సముజ్వల కోటితటిత్ప్రకాశమున్.

ప|| పల్లవ పుష్పభంగములు పాదసరోరుహ యుగ్మకంబుపై (4) CSR
జల్లి శిరోవతంసమగు సంపగి మొగ్గయొకింత జారగా
నల్లన మ్రొక్కె బార్వతి భయంబును భక్తియు సంభ్రమంబు సం
ధిల్లగ భర్తకున్ ఘన ఫణి ప్రభుహారున కంధకారికిన్. (5) CSR

ప|| సరిలేని మగని బడయుము, తరుణీయని పల్కె శివుడు తథ్యమ యిది ఈ
శ్వరభాషితమునకుం దరతరముల యందైన నన్యథాత్వము కలదే. (6) CSR

ప|| శమనారాతి నివృత్త ధైర్యుడగుచున్ చంద్రోదయారంభకా
లమునం బొంగిన దుగ్ధసాగరములీలం బక్వబింబాధరో
ష్ఠము గర్ణాంత విశాల నేత్రము నతిస్వచ్ఛంబునై యొప్పు గౌ
రి ముఖాంభోజమునందు నిల్పె సరసప్రేమంబునం జూడ్కులన్.

మోహిని నిన్న సాయంత్రమున మిన్నేటి ఛాయలలో (7)
సన్న జేసి నిను బిలిచిన చిన్న దెవరు సామి ||నిన్న||
కనుమూసి గంగయనుచు, కలువరించినావు రేయి
గంగ యెవరయా, సామీ — ఆ —
క్రమము దెలుపు — సామీ — ||నిన్న||
నిన్నే తా వలచినదో, నీకే దయగల్గినదో
నిజము దెల్పకున్న నేడు, నిన్ను విడతునా — సామీ —

కన్నె లెందరిని నాదు కన్ను బొమ్మి జేర్చితివో
ఎన్న గలనోకో—సామీ—ఎన్న గలనోకో
నీ యిచ్ఛ మెలగు సామి॥ ॥నిన్న॥

8. సుమతి జాలమేల నే శ్యామలాంబరో
కన్యాలు
సరగుణ నాదగు జాలిదీర్పవే ॥జాల॥
శైలరాజతనయా—నీ
చరణ కమలములె చాల నమ్మితి ॥జాల
భారమయ్యేనా బోంచుట
భారమయ్యేనా పంణతుల బోంచుట
పతితపావనీ పంతమేల నే
గౌరిదేవి లోకైక జనని
గాశినొంకు నీదాసీ నేలగ ॥జాల॥

9. దేవదత్తుడు

ప॥ కంకణ కింకిణుల్ మెరయగా మెంలనూలు చలింప రెప్పలన్
జంకెన చూ పులాడగ కచమ్మను వీగ కుచమ్ము లూగ మీ
నాంకపతాక యట్లు మెయి యంతయు తూగ నటించునిన్ను ప
ర్యంకము జేర్చి హత్తికొననా మృకులాధర మానవా సఖీ.

10. మోహిని—పాట

నా మానసంబునను ఆనందమా - మధురవార్తన్ వింటినిగా
అమహనీయుడే యింద రయదెంచుగా
నా మానసంబునను ఆనందమా - పరమానందమా......॥ఆనం॥
సుందరాంగుని చూతుగా - సుఖ వారాశినిన్ మది దేలింతుగా
మరు దూలింతుగా ॥ఆనం॥
నిండెగా కోర్కెల్ - పండెగా - నా ప్రియత్నంబులన్నీ
బాహాలతన్ ప్రియు బంధింతుగా - నామానసంబునను ఆనందమా
పరమానందమా - బ్రహ్మానందమా ॥ఆనం॥

11. మోహిని—పాట

స్వామీ నేనీదానరా - చలమేలా - నీసరసాను జేరగ - చనునీయరా
కామించి యున్నాను కన్నెనురా ॥నాసామి॥

కామిత మీడేర్చి కరుణించరా - వేమారు నీరాక వేచితిరా
నాసామిని నీవేరా - బిగి చాలించి ననుం జేకోరా ॥నాసామి॥
నీమీదే వలపంతా నిలచెనురా - రేయి నిదురైనరాక యున్నదిరా
ఆరనిముసమునినుబాసి తమి నిల్పజాల, మమతనుదీర్చి మన్నింపరా
మారుడు శరములంబెనిచి నాసుకుమార హృదయమును జేరునురా
నేరని దాననురా నను నేలగ నెరజాణుడ నీవొకడవెరా
రారమదన సుకుమార యధర సుధనీర ముదము చేకూరునురా
గారవమున నాకలతను దీరిచి
గదిమికొనుము ఎదను నను పదిలముగ ॥సామి॥

12. సు మ తి

ప॥ ప్రియునెమ్మేన సగమ్ము నీవ ప్రణయశ్రీధామమా స్వాంతమం
తయు నీవేగద, నిన్నుగాక మరియే దైవమ్ము నర్థింతునే
న యికన్ మోడయి పోయి జీవితధరాయాసమ్ముటుల్ సైతు, నా
పయి వర్షించు కృపారసామృతము నంబా రాజరాజేశ్వరీ.

13. కౌశికుడు—పాట

జీవమే - మోహినీ రాగమా
ప్రణయాను రాగా లాపంబే
పరికింప న్యాయమా - మనోతాపహారి
మధురాతి - మోహారి - మధుమోహినీ - నారీ
నాజీవమే - నాజీవమే - మోహినీ - రాగమా - జీవమే - రాగమే
మోహినీ

14. సుమతి—పాట

ఇంత పాతకినా నాధా - ఇంత నిరాదరమా నాపై
ఇంతపాతకినా - సుంతయైనా కరుణలేదా
చూచుటకైనా నోచనా ॥ఇంత॥
కేశవా యనుటే దోసంబేనా - వాసము వేశ్యావాటికయేనా
ప్రాశనకైనా వ్యవధియే లేదా - దాసికి నీలో గావేలేదా ॥ఇంత॥
కష్టసుఖములే సంసారములో కావడులే కాదా
కష్టములే నీ మార్గంబరసీ కడతేరగ రాదా

సాగినన్నాడు నామహిమయే యని సాగనినాడు దేవునిదే యన
సాహసము కాదా - సాహసము కాదా
ఆగక జేసిన కర్మల ఫలమే అనుభవమా గాదా
కలిమి శాశ్వతమౌనా - కలలు సత్యము లౌనా
కాయము సిరమౌనా
కాలుడు మనపై దయగనునా - హరిగానము వృధయగునా ||కష్ట||

5. మోహిని—పాట

పాహి పాహి, పరిపాలిత భువనా పాహి దురిత దమనా
పాహి పురందర వందిత చరణా పాహి దయాభరణా
పాహి జనార్దన, దానవమర్దన భాగవతావన భవ్యనామా
పరమపురుష మాం పాలయ భగవన్ ప్రభో దీన మందార
పన్నగశయనా రవిశశినయనా, పరమైశ్వర్య విధానా
పాపాత్మను నీ ప్రాపున జేరితి, భారమెంచకుము శౌరీ
కాపాడుమునను కృపాసాగరా
ఆపదుద్ధారా
ప్రాపు నీవేయని నమ్మియుంటిరో
పరాత్పరావరదా గిరిధరపరాత్పర వరదా ||పాహి పురందర||

సుమతి—పాట

పతిచరణమే సేవింతున్ - భవమును బాసి సుఖింతున్
పావనగంగా యమునా నదులీ
పాదాబ్జములని ఎంతున్ - యీపాదాబ్జములని యెంతున్
పాదధూళి చందనము నలది - భవ్యతిలకము దాల్తున్
ప్రాణనాథు కరుణచే పార్వతి - మేనుసగంబు గొనగా
పతిదేవత అనసూయ త్రిమూర్తుల బాలుర జేయగలేదా
పతిహితమే మదినెంతున్. ||పతి||

7. ప|| అనవరతంబు నిష్ఠమెయి నాత్మవిభున్ భజియింతునేని నా
మనుగడయే యదార్థముగ మామక నాథుని మంగళార్థమే
యని చరియింతునేని వ్రత మట్టుల నిశ్చల మానసమ్ముతో
ఇనుడు నభమ్ము మీద నడయింపక యుండును గాక యీపయిన్.